డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి

విశాలాంధ్ర -తిరుపతి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు కోరారు. ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ (టెక్నికల్, హెచ్ఆర్ డి) ఎస్.వి.ఎస్. సుబ్బరాజు, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్, ఐటి) కె. శివప్రసాద రెడ్డిలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాం గం అందరికీ ఆదర్శవంతంగా వుండడంతోపాటు ప్రపంచ దేశాల్లో అత్యున్నత రాజ్యాంగంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, వై. లక్ష్మీసరసయ్య, డి.వి. చలపతి, పీ. అయూబ్ ఖాన్, కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, మురళి, చంద్రశేఖర్ రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.కార్మికులకు దుస్తుల వితరణ ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎపిఎస్ఇబి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్లు ఎస్వీఎస్ సుబ్బరాజు, కె. శివప్రసాద రెడ్డి చేతుల మీదుగా కార్పొరేట్ కార్యాలయంలో పనిచేసే సెక్యూరిటీ గార్డులు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. జయరామ్, కోశాధికారి శంకరయ్య, లైజన్ ఆఫీసర్ పి. మురళి, కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నాయకుడు జి. అంజనప్ప, తిరుపతి సర్కిల్ నాయకులు సుబ్రమణ్యం, జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించిన ఎంపీ

విశాలాంధ్ర - శ్రీ కాళహస్తి : అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, బియ్యపు పవిత్రా రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవన్ పనులను పరిశీలించారు. అటునుంచి తొట్టంబేడు మండల కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం, మరియు జాతిపిత విగ్రహాలను పవిత్రా రెడ్డితో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి ఎంపీ మీడియాతో మాట్లాడుతూభారత రాజ్యాంగం భారతీయులందరినీ ఒకతాటిపై తీసుకుని రావడమే కాకుండా భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించిపెట్టిందని అటువంటి రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ మహనీయులును రాజ్యాంగ దినోత్సవం రోజున స్మరించుకోవడం భారతీయులందరి కర్తవ్యం అన్నారు. అంబేద్కర్ బాల్యంలో ఎన్నో అవమానాలు ఎదుర్కొని పట్టుదలతో చదివి భారత రాజ్యాంగాన్ని రచించడంలో కీలక పాత్ర పోషించారు.ఆయన జీవితమే ఓ గొప్ప పాఠం అని మానవ జాతి మనుగడ కోసం పోరాటం చేసిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ ఆయన ఆశయాలు ఇప్పటికీ అందరికీ స్ఫూర్తిదాయకమని యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఉన్నం వాసుదేవనాయుడు సేవలు ఆచరణీయం

-కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర -తొట్టంబేడు: సంఘ సేవకులు, నిస్వార్థ రాజకీయ నేత ఉన్నం వాసుదేవనాయుడు సేవలు ఆచరణీయమని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని రూ.2.50 లక్షలకు పైగా వెచ్చించి తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో భారత జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయించిన ఉన్నం వాసుదేవనాయుడును శుక్రవారం కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయులు, అధికారులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా కలవగుంట భరత్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో స్వార్థమే అధికారమై రాజ్యమేలుతున్న సమయంలో ఉన్నం వాసుదేవనాయుడు వంటి వ్యక్తులు ఉండటం అభినందనీయమన్నారు. అంతకు మునుపు తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన మహాత్మ గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో తరుణాక్షరెడ్డి, పాత్రికేయులు మెహర్, హరి, కోటా చంద్రశేఖర్, ధన, హరి, చంద్ర, ముని చంద్ర, వంశీ, నితీష్, హేమంత్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

- మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - తిరుపతి: నారాయణవనం మండలంలోని కీలగరం గ్రామపంచాయతీలోని గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు టీ కుప్పస్వామి విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 జయంతి ఉత్సవాలను చీరలు అన్నదానం సుమారు 50 వేల రూపాయలతో ఖర్చు చేసి వారు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి టెంకాయ కొట్టి పూల మాల వేసి నివాళి అర్పించారు ఈ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి ఆయన వ్యక్తిత్వాన్ని అందరూ గౌరవించాలని సమాజంలోఎంతో మంది పుడతారు చనిపోతారు. కానీ సమాజం మరువని పురుషులు అరుదుగా ఉంటారు. అలాంటి వారి లో బాబాసాహెబ్ అంబేద్కర్ ఒకరు ఆయన అందరివాడు. ఆయన వ్యక్తిత్వాన్ని అందరూ గౌరవించి తీరాలి అదే నిజమైన ఆయనకు మనం ఇచ్చే నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో టి. భూపాల్ సుబ్రహ్మణ్యం వాసు దేవా గోపి పురుషోత్తం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

అబాకస్ విద్యతో గణిత సమస్యలకు చెక్

ఆర్కే అబాకస్ వేసవి శిక్షణ శిబిర వాల్ పోస్టర్ల ఆవిష్కరణలో విశ్వనాథరెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : సైనిక్, నవోదయ పోటీ పరీక్షలలో వచ్చు గణిత సమస్యలను త్వరితగతిన చేసి, ర్యాంకు సాధించుటకు అబాకస్ విద్య ఎంతగానో దోహదపడుతుందని విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథరెడ్డి తెలిపారు. స్థానిక ఎం.ఆర్.పల్లి సర్కిల్, మరో బ్రాంచ్ స్థానిక కె.టి.రోడ్డు నందు ఉన్నటువంటి ఆర్కే విజ్‌కిడ్ అబాకస్ వేసవి శిక్షణకు సంబంధించిన వాల్‌పోస్టర్లను అట్టహాసంగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్వం విద్యాసంస్థల ఛైర్మన్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ అబాకస్ విద్య సైనిక్, నవోదయ పోటీ పరీక్షలలో వచ్చు గణిత సమస్యలను త్వరితగతిన చేసి, ర్యాంకు సాధించుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. శారీరానికి ఆహారం ఎంత అవసరమో మన మెదడుకు అబాకస్ విద్య అంతే అవసరమని ఆర్కే అబాకస్ సలహాదారు ఆర్.ఆర్.ఆర్.రెడ్డి పేర్కొన్నారు. విశిష్ట అతిథి అయిన ఎస్.వి.డిఫెన్స్ అకాడమి, సైనిక్ వెరిటాస్ స్కూల్ అధినేత శేషారెడ్డి మాట్లాడుతూ అబాకస్ కోచింగ్ రంగంలో ఆర్కే అబాకస్ సేవలు అభినందనీయమని, ఈనాటి బాలలే రేపటి భవిష్యత్ పునాదులను అటువంటి బాలురలకు విద్య అనేది బిల్డింగ్ అయితే అబాకస్ అనేది పునాది అని అభివర్ణించారు. మరో అతిథి నలంద విద్యా సంస్థ అధినేత వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ విద్య యందు అబాకస్ విద్య కాంపిటేటివ్ పరీక్షలకు గురిచూసి ర్యాంకునిచ్చే విలువిద్య లాంటిదని తెలిపారు. విశ్వం స్కూల్ అకడమిక్ డైరెక్టర్ విశ్వచందన్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లల గణిత నైపుణ్యాలను మెరుగుపరచడానికి, వారికి ఉన్న ఏదైనా గణిత భయాన్ని అధిగమించడానికి అబాకస్ విద్య ఎంతగానో దోహదపడుతుందని, అబాకస్ ఎడ్యుకేషన్ ఉన్న పిల్లల్లో గణిత నైపుణ్యాలను మెరుగుపరచడం ఒక ప్రభావవంతమైన పద్ధతిగా తెలియజేశారు. కావున అబాకస్ విద్య పిల్లల గణిత నైపుణ్యాలను మెరుగుపరుస్తుందన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ తాతిరెడ్డి రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవులను పిల్లలు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, వేసవి సెలవులు వృథా కాకుండా పిల్లల భవిష్యత్ దృష్ట్యా శారీరక వ్యాయామంతోపాటు మానసిక వ్యాయామం ఎంతో అవసరమని, ఈ మానసిక వ్యాయామం అనేది అబాకస్ విద్య ద్వారా వస్తుందని తెలిపారు. సంస్థ డైరెక్టర్ ఆర్కే విమలారెడ్డి మాట్లాడుతూ అబాకస్ అనేది ఒక విద్య మాత్రమే కాదని, ఏ కార్యాన్ని అయిన వెంటనే చేసేందుకు మెదడు నుంచి లభించే ఆత్మ సంకల్ప సిద్ధి అబాకస్ అని తెలిపారు. వాల్‌పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమంలో అన్నమయ్య డాన్స్ అకాడమి అధినేత శ్రీరామ్, బిజెపి నేత దివాకర్‌రెడ్డి, సంకల్ప సేవాసమితి అధ్యక్షులు ఎన్.రాజారెడ్డి, రవీంద్రభారతి అధినేత రవీంద్రారెడ్డి, షైన్ స్కూల్ అధినేత్రి హర్షిణి, శ్రీనివాసులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు వాహనదారులు ప్రజల సహకారం తప్పక అవసరం

: ఎస్సై ఎం.పరమేష్ నాయక్



విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : నారాయణవనం మండల పుత్తూరు చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండలం భీముని చెరువు బ్రాహ్మణ తాంగల్ జంక్షన్ కసిమిట్ట జంక్షన్ సముదా యం జంక్షన్ లలో ప్రమాదాలను నివారించడానికి ప్రజల సహకారంతోపాటు వాహనదారులు కూడా పోలీసులకు సహకరించాలని నారాయణ ఎస్ఐ ఎం పరమేష్ నాయక్ కోరారు శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు విలేకరుల సమావేశంలో తెలిపారు భీముని చెరువు ప్రమాదకరమని గుర్తించి రోడ్డుకు ఇరువైపులా ఐ ల్యాండ్స్ ను ఏర్పాటు చేశారు దీంతోపాటు బీటీ రోడ్డు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు ప్రధానంగా వాహనాలను మైనర్ పిల్లలకి ఇవ్వరాదని డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వాళ్లే వాహనాల నడపాలని కోరారు మద్యం తాగి పరిమితికి మించి దీచక్ర వాహనాలను నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు కావున ప్రజలు వాహనదారులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

ఘనంగా డా.అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - తిరుపతి : నవభారత దేశంలో సమసమాజ స్థాపనకు చేసిన విశేష కృషి ఫలితంగా నేటికీ భారత ప్రజలు భారతరత్న బాబాసాహెబ్ డా.అంబేడ్కర్ ని దేవునితో సమానంగా పూజిస్తున్నారు.వర్ణ వ్యవస్థను, సామాజిక అంతరాలను వ్యతిరేకించి, రాజ్యాంగబద్ధంగా మాత్రమే సమ సమాజ స్థాపన సాధ్యమని గ్రహించి, తదనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించి, పరిపూర్ణంగా నిమ్నజాతి వర్గాలకు సమన్యాయం అందే విధంగా పోరాడి సాధించి ప్రపంచంలోనే ఉన్న రాజ్యాంగంగా తీర్చిదిద్దిన స్వాతంత్ర్య సమరయోధుడు.న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ, దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం, కుల నిర్మూలన కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్.దేశంలో అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాలు తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయాల్లో ఘనంగా జయంతి వేడుకలు.జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.నేడు (ఏప్రిల్ 14) అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. బాబా సాహెబ్ డా.అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, విమల కుమారి నేర విభాగం, జిల్లా అధికార యంత్రాంగం పాల్గొని పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. మాట్లాడుతూ డా.అంబేద్కర్ దేశానికి అందించిన విలువైన సేవలను కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ యువతరానికి అందించిన కొన్ని సందేశాలు:నేను, నా దేశం ఈ రెండింటిలో నా దేశమే అత్యంత ముఖ్యమైనది.ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదు.. ఎంత గొప్పగా జీవించామన్నదే ముఖ్యం.నీ కోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు.. అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు.ఆశయాలను ఆచరణలో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడు. 1990 లో భారత ప్రభుత్వం అత్యున్నత భారత రత్న పురస్కారాన్ని ఇతనికి మరణానంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి" గా జరుపుకుంటారు. నేడు వారి "జయంతి" సందర్భంగా ఆ మహావీరుడి కి నమస్సుమాంజలి అర్పించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయం ఏ.ఓ కిషోర్ కుమార్, డి.ఎస్.పి లు సురేంద్ర రెడ్డి ఎస్.బి, మురళీకృష్ణ ఈస్ట్, నాగ సుబ్బన్న ఎస్సీ ఎస్టీ సెల్, ఏ.ఆర్ డిఎస్పీలు నందకిషోర్, రవీంద్రరెడ్డి, డి.సి.ఆర్.బి సి.ఐ చంద్రశేఖర్ పిళ్ళై, ఆర్.ఐ లు, ఎస్సైలు, ఆర్.యస్.ఐ లు మరియు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొని పుష్పాంజలి ఘటించారు.

వాడ వాడల అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :మండలంలో మారుమూల గ్రామాల నుండి మండల కేంద్రం వరకు విద్యావంతులు వివిధ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులు యువత శుక్రవారం ఘనంగా అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను నిర్వహించారు. కాంపాళ్యం గ్రామంలో నెల్లూరు భానుచందర్ (యూఎస్ఏ) సొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, మండల కేంద్రంలో అంబేద్కర్ నాయకులు చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ ప్రతిమతో కేక్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంతో చూపురులకు ఆకర్షణయంగా నిలబడినది. పచ్చాలమ్మ దేవస్థానం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు, కనమనంబెడు గ్రామంలో విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మండల కేంద్రంలో యువత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు రక్తదాన శిబిర కేంద్రాన్ని వై ఎస్ ఆర్ సీపీ తిరుపతి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ వేలూరు రాకేష్ పర్యవేక్షించారు అనంతరం యువతకు భరోసా కల్పించే అంబేద్కర్ భావజాలాలను అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా బి ఎన్ కండ్రిగ సిఐ విక్రమ్, ఎస్సై మంజునాథరెడ్డి పాల్గొన్నారు, అంబేద్కర్ కమిటీ నాయకులు ఉచ్చూరు దేవకుమార్ కత్తి ధర్మయ్య, ఏసీ సెల్ మండల కన్వీనర్ జి గురవయ్య, సిద్దేస్వర్, బింగి దశకుమార్, విజయ్ భాస్కర్, దేవత సంజీవయ్య, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, అజయ్ కుమార్ రెడ్డి, విద్యావేత్తలు విజ్ఞాన పరులు, వాడ వాడలా ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దాం: సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజ కవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపుని చ్చారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం శ్రీకాళహస్తి మండలం ఊరందూరు ఎస్సీ కాలనీ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడ నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చారు. ఇక్కడ టీడీపీ నేతలతో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, దశరథాచారి, చక్రాల ఉష, మునిరాజా నాయుడు, ప్రకాశ్ నాయుడు, కాసరం రమేష్, సుబ్బయ్య, బషీర్, గోపి, సన్నీ, లక్ష్మణ్, ఊహ, శ్రీలక్ష్మి, బుజ్జి, తీర్థం వెంకటేశ్వర్లు, ఆర్ముగం, వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన ఏ. ప్రకాష్ రెడ్డి, శిరీష, ఏ. భవనా రెడ్డి, భవనాష్ రెడ్డి కలిసి శుక్రవారం రూ.15వేలు విరాళంగా ఇచ్చారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఘన నివాళి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తిలోని ఆర్టీసీ బస్‌స్టాండ్ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మండలి మాజీ సభ్యులు టి. రమేష్ బాబు, స్కౌట్స్ మాస్టర్లు ఎస్ కె అజారుద్దీన్, సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, దనుష్, లీడర్, విద్యాసాగర్, స్కౌట్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీ.జీ కళాశాలలో అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీ.జీ కళాశాలలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను హిస్టరీ డిపార్ట్మెంట్ అధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజశేఖర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బి.రాజశేఖర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనకు గొప్ప రాజ్యాంగము అందించి రాజ్యాంగ పితామహునిగా బిరుదు పొందాడని తెలియజేసారు. అంతేకాకుండా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం, విద్యార్థి దశ, కుల వివక్షతను, రాజుల ఆర్థిక సహాయంతో విదేశాలలో చదివి ఇండియాలో న్యాయవాద వృత్తిని చేపట్టి, జాతియోధ్యమంలో పాల్గొని, రాజ్యాంగ రచన కమిటికి అధ్యక్షుడిగా ఉండి రాజ్యాంగంను రచించిన గొప్పమహనీయుడు, గొప్పజ్ఞాని అని ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

క్యాన్సర్ బాధితురాలికి రూ.10 వేలు ఆర్థికసాయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : క్యాన్సర్‌తో బాధపడుతున్న షేక్ అషకు వైసిపి యువ నాయకుడు కలివెలి కిరణ్ కుమార్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందించి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలోని 11 వ వార్డు నందు పేద కుటుంబానికి చెందిన షేక్.అష క్యాన్సర్ తో బాధ పడుతున్న విషయం తెలుసుకున్న వై.ఎస్.సి.పి యువనాయకుడు, 11వ వార్డు ఇన్‌ఛార్జి కలివెలి.కిరణ్ కుమార్ వైద్య నిమిత్తం 10000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుకు సంబందించిన వై.ఆర్.సి.పి నాయకులు, వార్డు సెక్రటరిలు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

చెస్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా 'డాలర్స్ ' దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : చెస్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా డాలర్స్ డాక్టర్ సి. దివాకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం తిరుపతిలోని ఒక ప్రైవేటు హోటల్లో చెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో డాలర్స్ దివాకర్ రెడ్డిని రాష్ట్ర వైస్ చైర్మన్ గాను, చెస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా చైర్మన్ గాను ఎన్నుకున్నారు. వచ్చే నెలలో తిరుపతిలో జాతీయస్థాయి చెస్ టోర్నమెంట్ను నిర్వహించనున్నామని పేర్కొన్నారు. అనంతరం డాలర్స్ దివాకర్ రెడ్డిని రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వచ్చిన చెస్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ కే వి వి శర్మ కార్యదర్శి భీమారావు, కోశాధికారి జ్వాలాముఖి, తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్ కార్యదర్శి శ్రీనివాస్ సూరి కోశాధికారి అమర్నాథ్ లు పాల్గొన్నారు.

మోడీని గద్దదించండి దేశాన్ని రక్షించండి :సిపిఐ

విశాలాంధ్ర-తిరుపతి: జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలం వరదయ్యపాలెం ఆర్టీసీ బస్టాండ్ వద్ద మోడీ హటావో డిస్కో బచావో అనే నినాదంతో ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు సిపిఐ సిపిఎం తలపెట్టిన ప్రచార బేరి కార్యక్రమాన్ని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ ప్రారంభించారు ఆ సందర్భంగా మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ కంపెనీ యజమానులకు తొత్తుగా వ్యవహరిస్తుందని ప్రజల దేశ సంపదలు ఆదాని అంబానీలకు కారు సౌకర్ అమ్ముతున్నదని ప్రభుత్వం నడుపుతున్న విమానయానం వాడరేవులు రైల్వే ఎల్ఐసి అంతరిక్ష పరిశోధన యానాలు క్రీడా మైదానాలు బొగ్గు గనులు ఉక్కు పరిశ్రమలు ప్రైవేట్ వరం చేసి కార్పొరేట్ కంపెనీ యజమానులు అంబానీ ఆదానీలకు దారా దత్తం చేసిన మోడీ దేశ ద్రోహి న్యాయం అడిగిన ప్రజాస్వామ్యవాదులు దేశద్రోహుల అని అంబాకం చిన్ని రాజ్ ప్రశ్నించారు ఎన్ని డోర్ లేని విధంగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచింది మోడీ అని నిత్యవసర వస్తువుల ధరలు గ్యాస్ ధరలు ప్రజలకు పెను భారంగా మారాయని రైతాంగ కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక మయింది మోడీ ప్రభుత్వం అని మోడీ ప్రభుత్వ విధానాలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి పౌరుల హక్కులకు యూనియన్ లౌకిక తత్వానికి దేశ సమగ్రతకు సార్వభౌమ అధికారానికి తూట్లు పొడిచే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. అందుకే మోడీ హటావో దేస్కో బచావో అని సిపిఐ సిపిఎం పార్టీలు దేశవ్యాప్తంగా ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని ప్రజలందరూ ఆలోచించి అర్థం చేసుకొని ఈ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని ఆంభాకం చిన్ని రాజ్ పిలుపునిచ్చారు. అనంతరం వరదయ్యపాలెం లోని మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దొడ్డి సిద్దలయ్య పొన్నేరు బాల గురునాథం కల్లూరి వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి ఖాతారి తరుణ్ కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మురళి చంద్ర ఏఐటీయూసీ నాయకులు నాపా కృష్ణమూర్తి మునేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాస్ ఆధ్వర్యంలో పొదుపుసంఘ సభ్యులకు ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బంగారమ్మ కాలనీ, హనుమాన్ గుడి దగ్గర రాష్ట్రీయ సేవా సమితి(రాస్) ఆధ్వర్యంలో రాస్ పొదుపు సంఘాల సభ్యుల సౌకర్యా ర్థం, టాటా ట్రస్ట్ వారిచే ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న 167 మంది మహిళలు, పురుషులకు నోటిక్యాన్సర్, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, బిపి, హెపటైటిస్, షుగర్ లకు సంబంధించిన పరీక్ష లను డాక్టర్లు నిర్వహించి, ముందుస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిం చారు. రాష్ట్రీయ సేవా సమితి(రాస్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి విశేషమైన స్పందన వచ్చింది. అధిక సంఖ్యలో సంఘ సభ్యులు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో ఆలయ పూజారులు, ధర్మకర్త, కమిటీ సభ్యులు, టాటా ట్రస్ట్ సిబ్బంది రెడ్డి కుమారి, డాక్టర్ భార్గవ్, మెహతాజ్, చైతన్య, మధుసూదన్, రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, ఫీల్డ్ అధికారి మురళి కృష్ణ అనిమేటర్లు జ్యోష్న, విజయలక్ష్మి, పల్లవి, హిమ బిందు, గౌతమీ, నాగలక్ష్మి, జయలలిత, జయంతి, రాజేశ్వరి, రాజశేఖర్, క్లస్టర్ లీడర్లు హేమలత తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సాక్షిగా ఒక్కటైన అనాథ యువజంట

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణపరిధిలో భూపతయ్య కాలనీ వద్ద శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అన్నదానం, గిరిజన మహిళలకు వస్త్రదానం కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో పాల్గొనడానికి అక్కడికి చేరుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దృష్టిని ఒక నవ వధూవరుల జంట ఆకర్షించింది. గిరిజన పెద్దలు, నాయకులతో మాట్లాడుతూ, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని అనాథలు అయినటువంటి తమ కాలనీకి చెందిన గిరిజన యువతి చుక్కా వాణి, గత కొంతకాలంగా తమ కాలనీ వద్ద ఉంటున్న నెల్లూరు పట్టణానికి చెందిన కల్లూరు వెంకటేశ్వర్లు కువివాహం చేసినట్లు తెలిపారు. ఈ యువతీ యువకులు ఇద్దరికీ తల్లిదం డ్రులు లేకపోవడంతో తామే వారికి పెద్దలై వివాహం జరిపించామని గిరిజనులు నాయకులకు తెలి పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరిని ఆశీర్వదించి, వీరు కొత్త కాపురం పెట్టుకునేందుకు కొంతనగదు బహుమానంగా ఇచ్చి వారిని ఆశీర్వదించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని జీవనం సాగించాలని యువజంటకు హితవు పలికారు. మీకు ఏ అవసరం వచ్చినా, మేము మిమ్మల్ని ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఎన్ డిసిసిబి మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని సాగనపుదాం దేశాన్ని రక్షిద్దాం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : బిజెపి సాగనపుదాం దేశాన్ని రక్షిద్దాం నినాదంతో ప్రచార భేరి ప్రారంభించారు, సిపిఐ సిపిఎం, ఆధ్వర్యంలో శుక్రవారం మోడీ హటావో- దేశ్ కి బచావో నినాదంతో చ దేశవ్యాప్తంగావ్యాప్తంగా సిపిఐ, సిపిఎం నాయకత్వంలో తలపెట్టిన ప్రచార బేరిని సులూరుపేట బస్టాండ్ వద్ద గల భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ, సిపిఎం నాయకులు పూలమాలవేసి అనంతరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సి. సుధాకర్ రెడ్డి,సిఐటియు సీనియర్ నాయకులు సాంబశివరావు జెండా ఊపి ప్రచార బేరిని ప్రారంభించారు. ప్రచార భేరీ లోభాగంగా సులూరుపేట పట్టణ వీధుల్లో ప్రచార బేరి కరపత్రికలను పంచి, కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పాదయాత్ర చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఈ. నాగేంద్ర, టి. రమణయ్య ,వి.లక్ష్మమ్మ, కాసిం భాయ్, సిహె.చ్ బాలు, ఎం .వినోద్ కుమార్, టి. సూర్య, కే .శ్రీనివాసులు, మరియు సిపిఎం నాయకులు పద్మనాభయ్య ,అల్లెయ్య, మునెయ్య , తదితరులు పాల్గొన్నారు.

మోహిత్ రెడ్డి పర్యటనతో.. పులకించిన పల్లె గడపలు

గడప గడపకు మహా పాదయాత్రలో విశేష ఆదరణ

విశాలాంధ్ర : తిరుపతి : ఎర్రావారిపాలెం మండల పరిధిలో కలికిరి వాండ్ల పల్లి, చింతమ్మగారి పల్లి ప్రజలకు రహదారి ఇబ్బందులు పట్టి పీడించాయి.. విద్యార్థులు స్కూల్ కి వెళ్ళాలన్నా.. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్ళాలన్నా.. వెళ్లలేని దుర్భర పరిణామాన్ని ఎదుర్కొన్నారు. 40 ఏళ్లుగా ఇబ్బందులు పడ్డ ఇబ్బందికర పరిస్థితులను ఆ గ్రామ ప్రజలు వివరించారు.నేడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో వారి రహదారి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది.. దాదాపు రెండు కిలోమీటర్ల డబ్ల్యూబిఎం రోడ్డు నిర్మాణానికి రూ.30 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనవల ఎల్లమ్మ, సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ హేమంత్ కిషోర్ రెడ్డి(సన్నీ), సీనియర్ నాయకులు పెద్ద రెడ్డప్ప రెడ్డి,మండల ఇంఛార్జి చెంగల్ రెడ్డి, ఎంపీపీ శివలక్ష్మీ, జెడ్పీటీసీ కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కన్వీనర్ రమణా రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు నడిపి రెడ్డప్ప రెడ్డి, కన్వీనర్ నాగార్జున రెడ్డి, యూత్ నాయకులు శ్రీకాంత్, మధు, మల్లికార్జున్, మనోజ్, గంగిరెడ్డి, బాల గంగాధర్ నాయుడు, రాంబాబు, శ్రీనాథ్ రెడ్డి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతవరంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుక

విశాలాంధ్ర -చిల్లకూరు: చింతవరం గ్రామంలో శుక్రవారం యంపిటిసి పాలూరు మాధవి, బహుజన సమాజ్ పార్టీ నాయకులు గోను జయరామయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 132 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, వెటర్నరీ వైద్యులు మల్లఖార్జున, గ్రామ వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు, పులిచెర్ల ,నన్నూరు వారి పల్లెలో శుక్రవారం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయం తిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ ఎంపీపీ సురేందర్ నాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాశి ప్రసాద్ ,సర్పంచులు ఎస్ ఏ షూకూర్, రాణి, ఎంపీడీవో సుగుణమ్మ ఎంఈఓ సిద్దరామ య్యా , కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు మువ్వల నరసింహులు శెట్టి, ఏఎంసి ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్, ఎంపీ టీసీలు రెడ్డి అహ్మద్, మంజుల ,హెచ్ఎం పోకల తాతయ్య ,విఆర్ఆర్ కళాశాల కరస్పాండెంట్ సురేష్ బాబు,వ్యవసాయవృత్తిదారుల యూనియన్ జిల్లా మహిళా కార్యదర్శి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటీ, రామచంద్రాపురం, దక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం
గమనిక: అయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రపంచ మేదావి, దళిత ఆశా జ్యోతి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132వ జంయతి వేడుకలను పురస్కరించుకుని గాండ్ల మిట్ట కూడలీలో కార్వేటినగరం పెద్దదళితవాడ యువత ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి భారీ కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ అందరివాడని, అందరికి ఆదర్శ ప్రాయుడు అన్నారు. ఆయన అట్టడుగు వర్గాల్లో జన్మించిన 64 డిగ్రీలు అందుకున్న గొప్ప మేదావి అని కొని యాడారు. ఆయన వారి తల్లిదండ్రులకు 14వాడని ఆయన పుట్టింది కూడా ఏప్రిల్ 14వ తేదేనని గుర్తు చేశారు. అదే విధంగా టీకేఎం పేట, పాదిరికుప్పం, గోపిశెట్టిపల్లి గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు అంబేద్కర్ యువజన సంఘనాయకులు, ప్రజా ప్రతినిధులు గజమాలలు. వేసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ క్రమంలో భాగాంగా పీహెచ్ డబ్ల్యూ యువత ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని గ్రామ వీధుల్లో ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీకన్వీనర్ శేఖర్రాజు, మాజీ కన్వీనర్ ధనంజయవర్మ, సర్పంచ్ గోవిందస్వామి, ఎంపీటీసీ నందిని ఏఎంసీ డైక్టర్ ఆకుల గోపి శేషాద్రి. అంబేద్కర్ ఉద్యోగ సంఘనాయకులు అయ్యాదొరై, అంజనేయులు, సదాశివయ్య, నరసింహులు, బాబు, గుర్రప్ప, రామకృష్ణ భూపాల్, సుబ్రమణ్యం. రంగయ్య, పొన్నుస్వామి, దొరబాబు, పలువురు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను జగన్మోహన్ రెడ్డి పాలనలో చూపిస్తున్నారు:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వి. కోట : బాబా సాహెబ్ డా, బి. ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్య, వైద్యం, సంక్షేమం లాంటి సదుపాయాల కల్పన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ పాలనలో స్పష్టంగా కనబడుతున్నాయని స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. అంబేద్కర్ పైన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఉన్న గౌరవం కొద్ది ఆంధ్రప్రదేశ్ లోని ఒక జిల్లా కి అంబేద్కర్ పేరు కూడా పెట్టారన్నారు. శుక్రవారం అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని దళిత సమన్వయ కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పై విధంగా అన్నారు. అంతకు మునుపు వైఎస్సార్ సర్కిల్ నుండి అంబేద్కర్ చిత్రపటంతో అంబేద్కర్ విగ్రహం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన సేవలను కొనియాదారు. అనంతరం డి. జేఏసీ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి కె. యువరాజ్, ఏపి ఆర్ డి సి డైరెక్టర్ బాలగురునాథ్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పి. ఎన్. నాగరాజు, భాజపా జిల్లా అధ్యక్షులు రామచంద్రుడు, పిపిసి కార్యదర్శి ఇనాయతుల్లా ఖాన్,సామాజిక కార్యకర్త ఎం డి హెచ్ పవన్, తెలుగు దేశం నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయుడు, మండల అధ్యక్షులు రంగనాథ్, డి జేఏసీ నాయకులు స్వామి కణ్ణన్, గణపతి, వినోద్, దొరస్వామి, శివరాం, తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇంటింటా అపూర్వ ఆదరణ

విశాలాంధ్ర - కార్వేటినగరం: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ఇంటింటా అపూర్వ ఆదరణ లభిస్తోందని జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముక్కరవానిపల్లి, గంగమాంబాపురం, ముక్కరవానిపల్లి ఏఎడబ్ల్యూ, గంగమాంబాపురం హెచ్ డబ్ల్యూ గ్రామాల్లో వైఎస్సార్సీపీ నేతలు, స్థానిక సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో కలసి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. కుటుంబ సభ్యుల అనుమతితో ఇంటి గోడపై స్టిక్కర్లు అంటించారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తమకు అనేక విధాలుగా లబ్ధిచేకూరుతుందని, మళ్లీ జగనన్నే సీఎం అవుతారని ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. జగన్మోహన్రెడ్డికి మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా ఫోన్ నుంచి మిస్డ్ కాల్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు పట్టాభిరెడ్డి, మురారెడ్డి, చందురాజు, దొరస్వామి, రాజ, శోదన్బాబు, అర్జునయ్య, పలువురు పాల్గొన్నారు.

నగర్ డివిజన్ వీఆర్ఏలు వినతి

విశాలాంధ్ర కార్వేటినగరం : నగర డివిజన్ విఆర్ఏలు కలిసి రాసుకున్న విన్నపం డిమాండ్లను అంబేద్కర్కు వినతి పత్రం అందించినట్లు వీఆర్ఏ సం ఘ నాయకుడు లోకనాథం తెలిపారు. ఈ సందర్భంగా నాయకుడు మాట్లాడుతూ వీఆర్ఏలకు ఇంటర్మీడియట్ తో ప్రమోషన్లు కల్పించాలని, , నెలకు వేతనం 26000 ఇవ్వాలని, అటెండర్లు వాచ్మెన్ లకు ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

టిడిపి ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళి

విశాలాంధ్ర -చిత్తూరు: భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ దొరబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి సురేంద్ర కుమార్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దశరథ వాసు, రాష్ట్ర పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి అశోకన్, మాజీ మేయర్ కటారి హేమలత, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కాజూరి బాలాజీ, రాష్ట్ర పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మే షాక్, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవ సుందరం, మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రి, పార్లమెంటు కార్యదర్శి వెంకటేష్, నియోజవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ప్రభుతేజ, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు శశికర్ బాబు, జీడి నెల్లూరు మండల పార్టీ అధ్యక్షులు స్వామిదాస్, నగరపార్టీ ప్రధాన కార్యదర్శి దుర్గా చౌదరి, తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ కు ఘనంగా నివాళులు

విశాలాంధ్ర -కార్వేటినగరం : కార్వేటినగరం టిడిపి పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు చెంగల్రావ్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజేందర్ రెడ్డి, మైనారిటీ మీడియా కోఆర్డినేటర్ పర్వేజ్, మాజీ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ తిరుమల నాథ్, జీడి నెల్లూరు బిసి సంఘ అధ్యక్షుడు రవి యాదవ్, నాయకులు దస్తగిరి నౌషాద్ మునికృష్ణ, గోవిందరాజులు, హేమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని మంత్రి నారాయణస్వామి అన్నారు అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త ఆ రోజుల్లో దూర దృష్టితో ఆలోచించి ఆయన రాజ్యాంగాన్ని రచించారని ఆయన ఏ ఒక్కరికి ఏ మతానికి సంబంధించిన వ్యక్తి కాదని మన అందరి వ్యక్తి అని ఆయన అన్నా రు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు తాసిల్దార్ బాబు ఎస్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- గ్రామపంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ ఎస్. ఏ షూకూర్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ఈ గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధి కాని విధాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. పంచాయతీ పరిధిలో మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. అనంతరం పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనులు నిధుల వివరాలను వివరించారు. పలు అభివృద్ధి పనులకు సిద్ధం చేసిన ప్రణాళిక కు వార్డు మెంబర్లు ఆమోదం తెలిపారు. ఈ గ్రామ సభలో కార్యదర్శి యుగంధర్, వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మోడీని గద్దె దింపండి- దేశాన్ని కాపాడండి

- చిత్తూరులో సిపిఐ,సిపిఎం ప్రచారభేరి ప్రారంభం

విశాలాంధ్ర- చిత్తూరు: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా , రాష్ట్రానికి ద్రోహం చేసే విదానాల పై సిపిఐ-సిపిఎం రాజకీయ ప్రచారభేరి కార్యక్రమాన్ని శుక్రవారం చిత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు ప్రారంభించారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అధ్యక్షత వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రారంభించిన సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు లు మాట్లాడుతూ మోడీ విధానాలు దేశానికి రాష్ట్రానికి నష్టదాయకంగా తయారైనాయని, రాజ్యాంగ, ప్రజాస్వామిక హక్కులను ధ్వంసం చేస్తున్నదని తెలిపారు. బిజెపి మతోన్మాద కార్పొరేట్ అనుకూల ప్రైవేటీకరణ విధానాలను త్రిప్పికొట్టడానికి, కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తూ, ధరలు పెంచి ప్రజలపై భారాలు వేశారని, వీటిపై పోరాటాలు చేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై సిబిఐ ఇడిని, గవర్నర్లను ఉపయోగిస్తు నిరంకుశ దాడి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపిని అధికార పార్టీ వైసిపి ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం, జనసేన మోస్తున్నాయని బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక చర్యలను ఖండించాలని వామపక్షాలు చేపట్టే పోరాటంలో ప్రజలు కలిసి రావాలని కోరారు. మోడి నిరంకుశ చర్యలను ఖండించాలని ప్రచార బేరి యాత్రలో సభలో విస్తృత ప్రచారం జరుగుతుందని దీనిలో ప్రజలంతా పాల్గొవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి నష్టం చేసే చర్యలుకి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. నేటి నుంచి అన్ని మండల కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రచార బేరి ని ప్రారంభించి 30 వరకు పాదయాత్రలో సభలు సమావేశాలు జరుగుతాయని తెలిపారు. గల్లి నుండి ఢిల్లీ వరకు ప్రతి ఒక్కరు మతోన్మాద బిజెపి మోడీని గద్దె దించేంత వరకు కలిసి రావాలని పిలుపునిచ్చారు బ్రిటిష్ వారు పాలన పోయిన తర్వాత స్వాతంత్రం సాధించుకున్న ప్పటినుంచి ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు ఈ స్థాయిలో ప్రజలపై దాడులు చేయలేదని తెలిపారు ఇప్పటికైనా వామపక్షాలు చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సీపీఎం నాయకులు, చైతన్య, సుబ్రహ్మణ్యం, సురేంద్రన్, మణి, దాసరి చంద్ర, సత్యమూర్తి, ఆరుముగం రెడ్డి,విజయ గౌరీ, రమాదేవి, జయ కుమారి,జమిలాబి, కుమారి, రోజా, బాలాజీ రావు ,దళిత హక్కుల పోరాట సమితి నాయకులు పెనుమూరు బాబు, గజేంద్ర బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మునిరత్నం నాయుడు,లోకయ్య లతో పాటు కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

అందరివాడు బి.ఆర్. అంబేద్కర్ : ఉప ముఖ్యమంత్రి

- చిత్తూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన గొప్ప నాయకుడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం భారత రత్న రాజ్యాంగ నిర్మాత, బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే.నారాయణ స్వామి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజా, జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్, రాష్ట్ర ఏ పి ఎస్ ఆర్ టిసి వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, విదేశీ విద్య సలహాదారు జ్ఞానేంద్రర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు యన్.రెడ్డెప్ప, ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, నగర పాలక సంస్థ మేయర్ ఆముద, జడ్పీ వైస్ చేర్పర్సన్ రమ్య, లతో కలసి చిత్తూరు పట్టణం,దర్గా సర్కిల్ నందు ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటంతో నిర్వహించిన ర్యాలీని ఉపముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్, రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్, విదేశీ విద్య సలహాదారు, ఎమ్మెల్యే, మేయర్, జడ్పీ వైస్ చైర్పర్సన్ లతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎమ్మెస్సార్ సర్కిల్ సర్కిల్ ద్వారా అంబేద్కర్ భవనం వరకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి యన్. రాజశేఖర్, సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహులు, గిరిజన సంక్షేమశాఖ అధికారి ఏ మూర్తి, డివిఎంసి సభ్యులు, దళిత గిరిజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాదాచారులకు అన్నదానం మహా పుణ్యం: భీమినేని చిట్టిబాబు

విశాలాంధ్ర - పాలసముద్రం : కాలినడకన తిరుమల తిరుపతికి వెళ్లే పాదాచారులకు ప్రతి ఏటా అన్నదానం చేయడం మహా పుణ్యప్రదమని తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టిబాబు నాయుడు, వాటర్ ప్యూరిఫైడ్ బలిజకండ్రిగ రవి పేర్కొన్నారు. శుక్రవారం మండల సరిహద్దు ప్రాంతం వంగనూరు సమీపంలోని సంజీవిపురం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో తిరుమల పాదాచారులకు పచ్చకాపలం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమిళ నూతన సంవత్సరం సందర్భంగా ప్రతి ఏటా సుమారు వేల మందికి పైగా నిడిచి వెళ్లే భక్తులకు తాగునీరు , అన్నదానం అందించడం దాతలకు దేవుడిచ్చిన వరమన్నారు . పాలసముద్రం నుంచి వెళ్ళి పచ్చికాపల్లంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి రెండు రోజులు భక్తులకు అన్నదానం చేయడం దైవుడిచ్చిన వరమన్నారు. అన్ని దానముల కల్లా అన్నదానం మిన్న అన్న విషయాన్ని దాతలు గుర్తించాలన్నారు. శ్రీవారి భక్తులకు స్వహస్తాలతో భోజనం అందించడం ట్రస్ట్ నిర్వాహకులకు పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు. అనంతరం పాదాచారులకు చల్లని పానీయాలు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ట్రస్ట్ నిర్వాహకులు బలిజ కండ్రిగ రవి, తమిళనాడు వాసులు శేఖర్, రామన్, ఉదయం, మురుగన్, తలైవర్ రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మానవ హక్కుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -గంగవరం: జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతి వేడుకలను పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మొదట అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించిన తర్వాత ఒకరికొకరు స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం, పార్థసారథి, సుబ్బమ్మ మాట్లాడుతూ, డాక్టర్. బిఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాల్లో ఎంతో విలువైన స్థానాన్ని సంపాదించుకొని చరిత్ర సృష్టించారని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజ్యాంగం ప్రకారం ప్రత్యేకమైన చట్టాలు ఉన్నప్పటికీ నేటి పాలకులు వాటిని తుంగలో తొక్కి విపరీతమైన దాడులు చేసి హత్యలు చేయడం దుర్మార్గమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాగా ప్రతి ఒక్కరు చదువుకొని సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, రాజమణి, బాలచంద్ర, హేమలత, సుబ్రహ్మణ్యం, సరస్వతి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల ఆరాధ దైవం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ :టిడిపి

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ కార్య నిర్వాహ కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుజనుల ఆరాధ దైవం చెప్పడం ఏటువంటి అతిశయోక్తి లేదన్నారు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు ఆనాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగం ప్రకారం పని చేయాలని ఒక శాసనాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తీసుకొని రావడం జరిగిందని కానీ నేటి పాలకులు భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచి స్వార్థ రాజకీయాలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నుండైనా కేంద్ర రాష్ట్ర పాలకులకు కనువిప్పు కలగాలని కోరుకుంటున్నామన్నారు దేశంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుక జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సి వి రెడ్డి సుబ్రమణ్యం రాజు దేశాది ప్రకాష్ మోహన్ రెడ్డి రామయ్య సిమీ పతి యాదవ్ నరసింహులు గాజుల రమణ గంగులప్పా చంద్ర ప్రసాద్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- రాష్ట్ర యువ నాయకులు బి రామచంద్ర యాదవ్!

విశాలాంధ్ర -పుంగనూరు:-రాష్ట్ర యువ నాయకులు వ్యాపారవేత్త బి రామచంద్ర యాదవ్ శుక్రవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని తన అభిమాన నేతలతో కలిసి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహమునకు గొడుగును ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా భావించాలని బడుగు బలహీన వర్గాలు సంపన్న వర్గాలతో సమానంగా ఉండాలని పోరాటం చేయడం జరిగిందని అందులో భాగంగా భారత దేశ రాజ్యాంగ నిర్మాతగా అనేక చట్టాలను రాయడం జరిగిందన్నారు అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి వేడుకలు జరుపుకోవాలని చాలా సంతోషంగా ఉందన్నారు దేశంలో అసమానతలు తొలగాలని కోరుకుంటున్నాను అన్నారు అంతేగాక రాష్ట్రంలో మరీ ముఖ్యంగా పుంగనూరు నియోజకవర్గంలో దౌర్జన్యాలు దోపిడి రౌడీయిజాలు పోవాలని ఈ జయంతి సందర్భంగా కోరుకుంటున్నాను అన్నారు దౌర్జన్యాలు దుర్మార్గాలు అన్ని పోయి ప్రజలకు మంచి రోజులు వస్తాయన్నారు అనేకమంది బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు రాజ్యాంగబద్ధంగా రాజకీయంగా అధికారులుగా శాసనం చేస్తున్నారంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పెట్టిన భిక్షగా భావించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్సివై టీం సభ్యులు సాంబమూర్తి ఆనంద వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి అందరి సహకారం అవసరం



విశాలాంధ్ర - కార్వేటినగరం:పంచాయతీ అభివృద్ధికి అందరి సహకారం ఎంతో అవసరమని మేజర్ పంచాయతీ కార్వేటినగరం సర్పంచ్ ధనంజయవర్మ అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తోందని తెలిపారు. వార్డు మెంబర్లు క్షేత్రస్థాయిలోని సమస్యలను వెంటనే పరిష్కరించడానికి సహకరించాలని కోరారు. పంచాయతీ ఆదాయవనరుల ద్వారా వచ్చిన ఆధాయాన్ని పంచాయతీ అభివృద్ధికి వెచ్చించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సిన విద్యుత్ బిల్లులను వెంటనే చెల్లించడానికి అధికారులు సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం పంచాయతీ ఈవో మాట్లాడుతూ డంపింగ్ యార్డుల్లో వ్యర్థాల ద్వారా ఇప్పటి వరకు తయారు చేసిన 2 టన్నుల సేంద్రియ ఎరువులు అందుబాటులో ఉన్నాయని రైతులకు రూ.8 ల చొప్పున పంపిణీ చేస్తామన్నారు. ఆశక్తి కలిగిన రైతులు ముందుకొచ్చి కొనుగోలు చేసుకోవచ్చన్నారు. అనంతరం పలు అభివృద్ధిపనులకు సిద్ధం చేసిన ప్రణాళికకు వార్డు మెంబర్లు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ , ఉపసర్పంచ్ శేషాద్రి. తహసీల్దార్ రఫీజ్ అహ్మద్, ఈవో పీఆర్డీ లక్ష్మీపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ గోవి, ఎంపీటీసీ వెంకటేష్ పలువురు వార్డుమెంబర్లు, సచివాలయ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధకులవుదాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కులం కంచెను ఛేధించి, మతం గోడను పెకలించి నిమ్న జాతులను అంటరాని తనం, సామాజిక రుగ్మతల నుంచి బయటపడేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధకులుగా నేటితరం నిలవాలని పలువురు పాత్రికేయులు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. అంబేద్కర్ ఆశయాల సాధకు లుగా జర్నలిస్టుల సైతం వ్యవహరించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏ.కామేష్ పిలుపునిచ్చారు. సీని యర్ పాత్రికేయులు ఎంవి రమణ, ఈశ్వరయ్య, రవి, రఫీ, శీను, ఎన్ హరిబాబు, వీసీ వెంకటయ్య,బత్తెయ్య,మునికృష్ణారెడ్డి,యాసిన్,బాలసుబ్రమణ్యం,బాలచంద్రతదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు : ఎమ్మెల్యే

పలమనేరు - విశాలాంధ్ర : స్థానిక పద్మశ్రీ సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ, మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ వారు ఇరువురు పూజలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే వెంక టే గౌడ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి తన ధ్యేయంగా భావించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. యువతరం కూడా ఆయన బాటలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కౌన్సిలర్లు అధికారులు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్కు ఘన నివాళులు అర్పించిన జర్నలిస్టులు

పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికిశుక్రవారం పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.ఈ సందర్భంగా పలమనేరు జర్నలిస్టులు సోషల్ మీడియా సభ్యులు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలకు స్ఫూర్తిదా యకంగా రాజ్యాంగం రచించి భారత దేశ ప్రఖ్యాతిని అత్యున్నత ఉన్నత స్థానాలకు తీసుకెళ్లారని కొనియాడారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిలవడమే కాకుండా భావితరాల భవిష్య త్తు కోసం విలువైన బాటలు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు సోషల్ మీడియా అధ్యక్షులు గుర్రం మునిరత్నం, ఉపాధ్యక్షులు రామాంజనే యులు, కంగుంది శివకుమార్ ,కార్యదర్శి, సామగాళ్ల గజేంద్ర,భూపతి, ఉప కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులు సురేష్,అయ్యప్ప, రాజు, మురళి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి: బలిజ సంఘం

పలమనేరు - విశాలాంధ్ర : స్థానిక పద్మశ్రీ సర్కిల్ వద్ద ఉన్న బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బలిజ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో భార్య పూలమాలలు వేసి పూజలు చేపట్టారు. అనంతరం మాజీ డిసిసి అధ్యక్షులు సుధాకర్ మాట్లా డు తూ... బిఆర్ అంబేద్కర్ కలల కన్నా స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు పయనిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి జె సి బాబు, కిరణ్, సోము శేఖర్, రఘునాథ్, శ్యామ్, కోటి, లక్ష్మీపతి, శివ, రిటైర్డ్ టీచర్ రమణ,పుష్పాల వెంకటే శ్వర్లు,హేమంత్, బిఆర్సి కుమార్, శ్యాంసుందర్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం వాడవాడలా జరుపుతున్నారు. ఈ క్రమంలో టిడిపి,వైకాపా,జనసేన,రాజకీయ పార్టీల తో పాటు అంబేద్కర్ అభిమానులు పెద్ద ఎత్తున వెదురుకుప్పం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలను సమిష్టి కృషితో ముందు తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒకరి పై ఉందన్నారు. ఏ పార్టీ కి చెందిన ప్రజా ప్రతినిధులు అయినా రాజ్యాంగం ను గౌరవించినప్పుడే సమసమాజ స్థాపనకు సాధ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ బాధ్యులు భీమినేని చిట్టిబాబు నాయుడు,లోకనా థరెడ్డి, గురుసాల కిషన్ చంద్ ,రజినీకాంత్, చెంగల్రాయ రెడ్డి,చిన్ని రాజు,రమణా రెడ్డి,తదితరులు ఉన్నారు, యకాపా పార్టీ కి చెందిన జెడ్పిటిసి సభ్యులు సుకుమార్,కామసాని పద్మనాభ రెడ్డి,బోడిరెడ్డి నారాయణ రెడ్డి,రామయ్య,బట్టే సుబ్రహ్మణ్యం వేర్వేరుగా అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జనసేన నాయకులు కేక్ కట్ చేసి అంబేద్కర్ ఆశయాల్ని ముందుకు తీసుకెళ్తామని ప్రసంగించారు.

యానాది కాలనీలో అన్నదానం

విశాలాంధ్ర - పెద్దపంజాణి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని మండలంలోని కోగిలేరు పంచాయతీ యానాది కాలనీలో సర్పంచ్ రమేష్ బాబు ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యకర్త కల్లుపల్లి చిన్న అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్స్ ప్రకారం ఈ రోజు బడుగు, బలహీన వర్గాల వారు రిజర్వేషన్లను పొందుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్ పంచాయతీ కార్యదర్శి గణపతి, గంగవరం ఏఎస్ఐ అశ్వత్ నారాయణ, పెద్దపంజాణి హెడ్ కానిస్టేబుల్ రెడ్డప్ప, నాగిరెడ్డి పల్లి హెచ్ఎం బాబురెడ్డి, నాయకులు సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, కిట్టప్ప, రామన్న, గౌరీ నగర్ జయన్న, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో వైసిపి పార్టీ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరిపారు. డిసిసిబి చైర్పర్సన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మండలంలోని నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. అన్నదాన ఏర్పాటు చేసి పేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఏం రెడ్డప్ప మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ యొక్క సేవలు దేశం గర్వించదగినవని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి జడ్పిటిసి కేశవులు, సర్పంచులు రాజప్ప, వెంకటేశు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్క 132వ జయంతి వేడుకలు శుక్రవారం శ్రీకాళహస్తిలో నిర్వహించారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ఛార్జి డాక్టర్ బత్తెయ్యానాయుడు ఆర్టీసీ బస్టాండు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే జానీ భాషా, బి.విజయ్ శేఖర్, ఈర్ల గోపి, శెట్టిపల్లి శివయ్య, ఎస్ .నాగూరయ్య, సురేష్, మునిరత్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండిగా కె. సంతోష రావు

విశాలాంధ్ర - తిరుపతి: దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఎస్పీడీసీఎల్) చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గా కే సంతోష్ రావును నియమిస్తూ రాష్ట్ర ఇంధన శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఈపీడీసీఎల్) చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతున్న కె. సంతోష రావుకు ఏపీఎస్పీడీసీఎల్ సిఎండిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం గతంలో ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులు మేరకు ఆయన గత ఏడాది జులై 22న ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండిగా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ నేపథ్యంలో ఏపీఈపీడీసీఎల్ సిఎండిగా ఐ. పృథ్వీ తేజ్ ను నియమించడంతో పాటు ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండిగా కె. సంతోష రావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు ఆయన రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగాసంస్థఅధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

షార్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : అంతరిక్ష పరిశోధన సంస్థ సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోటలోని బీపీ హాల్ నందు శుక్రవారం బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డైరెక్టర్ వెంకటరామన్ మాట్లాడుతూ అంబేద్కర్ గొప్పదనం గురించి కొనియా డారు. గోపికృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, డిడి సెంథిల్ కుమార్ ,సయ్యద్ హమీద్, శంకరం న్, సునీల్, ట్రాన్స్పోర్ట్ హెడ్ మురళి, షార్ ఎంప్లాయ్ అసోసియేషన్ సభ్యులు. సైంటిస్టులు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వాకాడు: మండల పరిధిలోని నిడిగుర్తి పంచాయతీలో గల రెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం అంబేద్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి బారి కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మల్లావు ప్రదీప్,తిపలపూడి రవి, తుమ్మ వెంకయ్య,మల్లావు నాగార్జున, తిపలపూడి అన్వేష్, మల్లావు సుబ్బారావు,మల్లావు వెంకటయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - నాయుడుపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు నాయుడుపేటలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని గాంధీమందిరం వద్ద నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పలు సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు.తొలుత సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక,వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, వైసిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ కరీం భాయ్ చెంచయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మావులపాటి మహేష్, నాయుడుపేట మండల జెసిఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్, అర్బన్ జేసిఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్,మాజీ ఎన్‌డిసిసిబి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, వైసీపీ మహిళా రాష్ట్ర కార్యదర్శి ఏదా రత్నశ్రీ,,పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి,పేట చంద్రారెడ్డి, వేణుంబాక లక్ష్మీనారాయణ రెడ్డి,అన్నమేటి చంద్రారెడ్డి, పేర్నాటి రాహుల్, షేక్ రహంతుల్లా, వంశీకృష్ణ సాదు మోహన్, సిందేటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కావేరి పాకం అశోక్ కుమార్, షేక్ షబ్బీర్, సరిత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆదర్శ మూర్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్..

చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : ఆదర్శ మూర్తి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఎర్రావారిపాలెం మండలంలో చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొని ఘనంగా నిర్వహిం చారు. ఎర్రావారింపాలెం, కూరపర్తివారి పల్లి పంచాయతీ పరిధి అంబేద్కర్ నగర్ లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. అంతకుముందు అంబేద్కర్ చిత్ర పటంతో ఊరేగింపు నిర్వహిం చారు. మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ ప్రజలు, ఎంపీపీ శివ లక్ష్మి, మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి , మాజీ ఎంపీపీ , మాజీ తలకోన ఆలయ చైర్మన్ రేవతి రెడ్డి , వెంకటరమణారెడ్డి, మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆశాకిరణం అంబేద్కర్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : నిరుపేదల పాలిట ఆశాకిరణం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని శాసనసభ్యులుకిలివేటి సంజీవయ్య అన్నారు, శుక్రవారం జరిగిన డాక్టర్ అంబేద్కర్ 132 వ జయంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ వద్ద జరిగిన వేడుకల్లో శాసనసభ్యులతో పాటు ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి పాల్గొన్నారు, మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి సారథ్యం లో జరిగిన ఈ జయంతి వేడుకల్లో ముందుగా ఎమ్మెల్యే చేతులు మీదుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జైభీమ్ నినాదాలు చేశారు,ఈ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్లు చిన్ని స్వజన్య,ఉమ్మిటి రమ్య, వైసీపీ నేతలు జెట్టి వేణు యాదవ్,ఐత శ్రీధర్,అలవల సురేష్,వంకా దినేష్,దేవేంద్ర రెడ్డి, గోగుల తిరుపాల్,ఫయాజ్,పాల మురళి,కర్లపూడి సురేష్,ఓలేటి బాల సత్యనారాయణ, కాకి శ్రీరామ మూర్తి, నేతలు రమేష్,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర ....వెంకటగిరి : మాజీ శాసనసభ్యులునియోజకవర్గ ఇంఛార్జీవర్యులు శ్రీ కురుగొండ్ల రామకృష్ణ గారి సూచనల మేరకుడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి 132వ జయంతి సందర్భంగా, సెల్ కమిటి సభ్యులు ఆధ్వర్యంలో పాత ఆఫీస్ వద్ద అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించి, కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టి, ఈ సందర్భంగా కురుగొండ్ల రామకృష్ణ చారిటబిల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన పేదలకు ఉచితంగా అన్నదానం చేసారు.

అంబేద్కర్ జయంతి విశ్వ మానవాళికి పండుగ :మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి విశ్వ మానవాళికే పండుగలాంటిదని గూడూరు నియోజ కవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం అంబే ద్కర్ జయంతిని పురస్కరించుకుని తొలుత గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, రహీం, ఇజ్రాయిల్, సోమిశెట్టి చెంచురా మయ్య, మట్టం శ్రావణి, లిలావతి, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి హటావో... దేశ్ బచావో

వామపక్ష పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రచార భేరి ప్రారంభం

విశాలాంధ్ర - గూడూరు : దేశ్ బచావో బీజేపీ హఠావో (బీజేపీని తొలగించండి.. దేశాన్ని రక్షించండి అనే నినాదంతో గూడూరు పట్ట ణంలో సీపీఐ, సీపీఎం, అనుబంధ సం ఘాల ఆధ్వర్యంలో సమర యాత్రను ప్రారంభించారు. సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా గూడూరు నియోజకవర్గంలో సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార బేరి గూడూరులోని స్థానికవర్ క్లాక్ టవర్ క్లాక్ సెంటర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు కే. రాధాకృష్ణ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కందరపు మురళీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమా దంలో పడిందన్నారు. ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వం దుర్మార్గాలను నిలదీసి అడగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మోడీ, అమిత్ షాల నాయకత్వంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ కలిసి ప్రజల మధ్యన మత కలహాలను రాజేస్తోందన్నారు. మరోవైపు అదానీ, అంబానీ అడుగులకు మడుగులు ఎత్తుతూ దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల్ని ఒక్కొక్కటిగా అమ్ముతూ పోతున్నాడన్నారు. కార్మికుల, ఉద్యోగుల హక్కులను కాలరాస్తూ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడ చూసినా ప్రతిపక్షాలపై విషం చిమ్ముతూ దళితులు, మైనారిటీలు, జర్నలిస్టులు, మానవతావాదులపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఒకే విద్య, ఒకే భాష, ఒకే పన్ను విధానాన్ని బలవం తంగా రుద్దుతున్నారని తెలిపారు. ప్రత్యేక హెూదా, పోలవరం నిధులు, రాజధాని నిర్మాణం, రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక నిధులు ఇలా చెప్పుకుంటూ పోతే మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రాంతీయ పార్టీలు, దేశంలోని మానవతావాదులు, అభ్యుదయవాదులు మేల్కోవాలన్నారు. ఏప్రిల్ 30 వరకు జరిగే పాదయాత్ర లో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రచార బేరిని నీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్ మాట్లాడుతూ మోడీ నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల 30 వరకు జరుగు పాదయాత్ర జయప్రదం చేయాలని, ఈనెల 24వ తేదీన గూడూరులోని టవర్ క్లాక్ వద్ద జరిగే బహిరంగ సభను ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ ప్రచార భేరీలో సిపిఐ నగర కార్యదర్శి షేక్. కాలేషా, ఏఐటీయూసీ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, ఏఐవైఎఫ్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, షేక్. గౌస్ భాష, యాకొబ్, బాలాజీ ,సీపీఎం నాయకులు జోగి శివయ్య, బీవీ. రమణయ్య, అడపాల ప్రసాద్, ఎస్. ముత్యాలయ్య, సురేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు: సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కలుచుకుని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగింది.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్,అంబేద్కర్ నియోజకవర్గ సేవా సంఘం అధ్యక్షులు బందెల బాలయ్య తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారు శ్రీదేవి,వీఆర్వో ఇళయరాజ,ఎస్సై పురుషోత్తమ రెడ్డి,ఎంపీటీసీ బాలయ్య,సర్పంచులు గోవింద్ స్వామి, రూబెన్,రవి రెడ్డి,శేఖర్,వ్యవసాయ మండల సలహా చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎంపీ రవి,వైఎస్ఆర్సిపి నాయకులు రమణ,సన్యాసయ్య, సెంథిల్ కుమార్,సచివాలయ కన్వీనర్ గోవింద్ స్వామి, శ్రీరాములు రెడ్డి, రాబిన్, సురేష్ కుమార్,వరంధాం,జోసెఫ్, టెంకాయల కృష్ణయ్య,ఢిల్లీబాబు యాదవ్,మాణిక్యం,పైడి తిరుపతి,వలువురు అంబేద్కర్ సంఘము నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రమును ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు: భానుడు భగభగ ప్రభావం వల్ల ఎండలు తీవ్రతరం అయినా నేపథ్యంలో నోటి తడి ఆరకుండా ప్రజల దాహార్తిని తీర్చాలన్న ఉద్దేశంతో స్థానిక పోలీస్ అధికారులు చలివేంద్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.సామాజిక సేవలో భాగంగా శుక్రవారం సత్యవేడు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో సీఐ శివకుమార్ రెడ్డి ఆదేశాలతో పోలీసులు ఏర్పాటుచేసిన చలివేంద్రమును స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు.వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై పురుషోత్తం రెడ్డి తదితరులతో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చలివేంద్రముకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం వెంకటరమణ, వైఎస్ఆర్సిపి నాయకులు గురు ప్రసాద్,ఎంపీ రవి, ఢిల్లీ బాబు యాదవ్, శ్రీరాములు రెడ్డి,సురేష్ కుమార్,మాజీ సర్పంచ్ గోవిందస్వామి,అంబేద్కర్ సంఘ నాయకులు బందెల బాలయ్య పాల్గొన్నారు.

మహెూన్నతుడు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : అసమానతలు అంటరాని తనాన్ని రూపం మాపేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారని ఆ మహనీయుడు రాజ్యాంగంలో ఇచ్చిన హక్కుతో ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వరప్రసాద్ వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, బత్తిని విజయ్ కుమార్, రమణయ్య, పఠాన్ అజీజ్ ఖాన్, నరసయ్య, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే పారిశ్రామిక అభివృద్ధి సాధ్యం : బొజ్జలసుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీతోనే పారిశ్రామిక అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన తొట్టంబేడు మండలం రౌతుసూరమాలలో పర్యటించారు. రౌతుసూరమాల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వద్ద ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో రౌతుసూరమాల ప్రాంతంలో గ్రీన్ ప్లై, కజారియా, అక్సోరా వంటి పరిశ్రమలు వచ్చాయన్నారు. ఈ పరిశ్రమల కారణంగా వందలాది మందికి ఉపాధి లభిస్తోందన్నారు. ఉపాధితో ప్రజల జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే ఈ ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు తెప్పించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అవుతున్నప్పటికీ శ్రీకాళహస్తి నియోజకవర్గానికి కనీసం ఒక్క పరిశ్రమ కూడా మంజూరు చేయించలేదన్నారు. ఉన్న పరిశ్రమల వారిని కూడా వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శ్రీకాళహస్తి ప్రాంతం అభివృద్ధి కావాలంటే తనను ఒకసారి ఆశీర్వదించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. 2024లో జరిగే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, పాలసరఫరా సంఘం మాజీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, ప్రతాప్ రెడ్డి, టి యన్ యస్ ఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ రెడ్డి, కృష్ణ యాదవ్, రత్నయ్య, రమణయ్య, కొప్పల పోలమ్మ, వెంకటేశ్వర్లు, దగ్గోలు వెంకటేష్, నవీన్, గున్నయ్య, వెంకటకృష్ణయ్య, సమయ్య, నాగరాజు, సురేష్, గంధం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నా: ఆర్డీవో

విశాలాంధ్ర-తొట్టంబేడు: భారత జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి ఇద్దరు మహనీయుల విగ్రహాలను ఒకే రోజు ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తిరుపతి ఆర్డీవో కేఎస్ రామారావు అన్నారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలను ఆర్డీవో కేఎస్ రామారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహనీయులైన జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను ఒకే రోజు స్మరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాటి వారి త్యాగాల ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం అన్నారు. ఆర్థిక పురోగతి మీదే జాతి నిర్మాణం ఉంటుందని ఆర్డీవో కేఎస్ రామారావు అభిప్రాయపడ్డారు. ఆర్థికంగా బలపడిన రోజున బడుగు, బలహీన వర్గాలకు నిజమైన స్వాతంత్ర లభించిన రోజు అని ఆయన అన్నారు. 77 ఏళ్ల స్వాతంత్ర్య రాజ్యంలో నాటి మహాత్ములు కన్న కలలు నెరవేర్చడంలో వెనకంజలో ఉన్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ప్రభుత్వం ఎంతోమందికి వాలంటరీ వ్యవస్థ ద్వారా ఉపాధి ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి, వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవనాయుడు, వైసీపీ మండల ఇన్ ఛార్జి బియ్యపు పవిత్రారెడ్డి, ఎంపీపీ ఉన్నం నిర్మల, ఇన్ ఛార్జి ఎంపీడీవో తరుణాక్షరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటడమే రంజాన్ నెల ఆశయం

విశాలాంధ్ర - గూడూరు : ఆధ్యాత్మికత, దాతృత్వం, మానవత్వం చాటడమే రంజాన్ నెల ఆశయమని మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ గౌరవాధ్యక్షులు షేక్. రియాజ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం గూడూరు షాది మంజిల్ లో మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో ఆ సంస్థ అధ్యక్షుడు మహబూబ్ బాషా అధ్యక్షతన రంజాన్ నెల పేద ముస్లింల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవాధ్యక్షులు లయన్ షేక్ రియాజ్ అహ్మద్ మాట్లా డుతూ ఆధ్యాత్మికత, దాతృత్వం, మానవత్వం చాటడమే రంజాన్ నెల ఆశయమన్నారు. రంజాన్ నెలలో ఇచ్చే జకాత్ పేద ముస్లింల హక్కు అన్నారు. గూడూరు పట్టణంలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న పేద ముస్లిం 150 కుటుంబాలను గుర్తించి వారికి రంజాన్ పండుగను ఆనందంగా నిర్వహిం చుకునేందుకు రంజాన్ కిట్, చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాది మంజిల్ కమిటీ ఉపాధ్యక్షులు సంధాని, కోశాధికారి నాజర్, అన్వర్ భాయ్, కాలేషా, ఈద్గా యూత్ షబ్బీర్, పోస్టల్ కరీముల్లా, జానీ భాష, బిఎస్ఎన్ఎల్ అహ్మద్, అప్సర కరీముల్లా, జాబియా మసీద్ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖ ముస్లింలు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి

విశాలాంధ్ర-వెంకటగిరి : ఈరోజు ఉదయం 9 గంటలకు వెంకటగిరి టౌన్ ఐదవ వార్డ్ కాలేజీ మెట్ట నందు పాదయాత్ర ప్రారంభించారు సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం గద్దె దింపాలి ప్రజా వ్యతిరేక విధానాలు ఆపాలి అంటూ ఏప్రిల్ 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఈ పాదయాత్రలు జరుగుతాయని కార్యక్రమాలు జరుగుతాయని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బాలకృష్ణ మాట్లాడారు.ఈకార్యక్రమంలో సిపిఐ టౌన్ సెక్రటరీ శివకుమార్, కచేపల్లి అంకయ్య రమణయ్య పెంచలమ్మ పాల్గొన్నారు

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - వెంకటగిరి: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ ఆధ్వర్యంలో క్రాస్ రోడ్డు కి సమీపంలో ఉన్న అంబేద్కర్ గారి విగ్రహమునకు పూలమాలలు అంబేద్కర్ విగ్రహం కి వేశారు అనంతరం కల్లూరు జాన్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు భారతదేశానికి భారత రాజ్యాంగం రాసి భారతీయుల ప్రతి ఒక్కరు స్వాతంత్ర భారత దేశంలో స్వతంత్రంగా బ్రతకాలి అని ప్రజా ప్రణాళిక విధానంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కుని వినియోగించుకొని మనకు సరైన నాయకుడిని ఎన్నుకునే అవకాశం కల్పించారు అదేవిధంగా మహిళలకు సమానత్వపు హక్కును కల్పించారు అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యముగా జీవితాంతం పోరాడారు ప్రతి ఒక్కరూ చట్టం ముందు అందరూ సమానులే అని ఆర్టికల్ 14 ప్రకారం సమానత్వ హక్కులు కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు, బాలాజీ నరేష్ నాగేశ్వరరావు సుభాషిని అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

ప్రపంచం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్

-ఆప్కో మాజీ డైరెక్టరు మిద్దెల హరి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అని ఆప్కో మాజీ డైరెక్టరు, వైసీపీ నేత మిద్దెల హరి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం నగరివీధిలో గల మిద్దెల హరి యువసేన కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ... భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన అంబేడ్కర్ దేశానికి గర్వ కారణమన్నారు. సంఘసంస్కర్తగా, ప్రముఖ న్యాయవాదిగా చిర స్మరణీయుడన్నారు. నేడు మనదేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఆయన జయంతి వేడుకలు అధికారికంగా జరుపుతు న్నారన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆయన మంత్రి వర్గంలో 5మంది దళిత మంత్రులు, ఒక గిరిజనునికి స్థానం కల్పించారన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో దళిత, గిరిజన నుండి ఉప ముఖ్యమంత్రిని నియమించిన ఏకైక వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. దళిత, గిరిజన, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత జగన్ కే దక్కిందన్నారు. ఇక ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుమ్మడి బాలకృష్ణయ్య మాట్లాడుతూ... నేడు దళిత, గిరిజన, బలహీన వర్గాలకు చెందినవారు ఎంఎల్ ఏ, ఎంపీలు అవుతున్నారంటే అంబేడ్కర్ పుణ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కలిమిలి వెంకటరమణయ్య, గున్నేరి మధుసూదన్ రెడ్డి, ఇసుకమట్ల బాల, గంజి వెంకటేష్, దావాల గిరి, సి. సుధ, ఎస్. సుధ, డి. వెంకటయ్య, చెన్నయ్య, ఎన్.వెంకటేష్, డి. సురేష్, ఎ.జయ కుమార్, గాంధీ, డి. శివ, సోము,గురునాథం, రామయ్య, లోకయ్య, శేషయ్య, డి. బాబు, ఎం. శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ హుండీ ఆదాయం రూ.2.20లక్షలు

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట గ్రామ దేవత పోలేరమ్మ హుండినీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో లెక్కించారు. రెండు నెలల ఏడు రోజులకు రూ.2,20,055 వచ్చినట్లు ఆశాఖ ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు. ఈకార్యక్రమం నందు దేవాదాయ శాఖ ఈవో పాయసం శాంతారావు, ఆలయ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రారెడ్డి, పాలేటి నాగార్జున, కమిటీ సభ్యులు దేవతా చెంచుకిషోర్ బాబు, పసల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతి వేడుకలు

విశాలాంధ్ర -పెళ్లకూరు :మండలంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన వ్యక్తిగహానికి తాసిల్దార్ రామయ్య మరియు జడ్పిటిసి నన్ను 0 ప్రిస్కిలా మరియు పెళ్లకూరు గ్రామస్తులు ఆయన విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. కేకులు కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. రాజ్యాంగం హక్కులు విధులు ప్రతి ఒక్కరికి వర్తిస్తాయని ఎన్నో చట్టాలు హక్కులను రచించిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎంపీపీ శేఖర్ రెడ్డి తెలియజేశారు. తాసిల్దార్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శేఖర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాకబ్, రాయపాటి వెంకటేశ్వర్లు, వీఆర్వోలు మరియు వీఆర్ఏ, ఎంపీడీవో సురేష్ బాబు, ఏపీవో దయానంద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీ.యం.అన్నపూర్ణ రావు , మండల ప్రజా పరిషత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ రామకృష్ణరాజుకు పరామర్శ.

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్, చిల్లకూరు ప్రాథమిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు కొండూరు రామకృష్ణంరాజు గురువారం రాత్రి ప్రమా దవశాత్తు గాయపడి ఇంటి నందు విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, ఎన్ డి సి సి బి మాజీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, నాయుడు పేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, కోఆప్షన్ సభ్యులు, ప్రముఖ న్యాయవాది చదలవాడ కుమార్, కౌన్సిలర్లు పాపారెడ్డి చంద్రారెడ్డి తదితరులు ఆయనను పరామర్శించారు.

కోట పోలూరు లోరక్తదాన శిబిరం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : 132 వ అంబేద్కర్ జయంతి సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వ ర్యంలో కోటపోలూరు గ్రామంలోని అంబేద్కర్ యువత మెగా బ్లడ్ క్యాంప్ నిర్వహించారు, గ్రామంలో యువకులు రక్తదానం చేశారు, రక్తదానం చేసిన వారికి వల్లూరు రాజ బ్లడ్ డొనేషన్ సర్టిఫికేట్లు అందజేశారు. అలాగే రక్తదాతలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువత జోగి సురేష్,కమతం బాలవర్ధన్,కాతరి నాగరాజు , నాగార్జున,మనోహర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిల్లకూరు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రం చిల్లకూ రులో అంబేద్కర్ కాంస్య విగ్రహానికి జడ్పీటీసీ మన్నెం శీన య్య శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వాకాడు జడ్పీటీసీ రౌతు రామకృష్ణ, తొణుకు మాల యంపిటిసి యల్లసిరి జానకి రామ్ , కొట్టు అశోక్ తదితరులు పాల్గొన్నారు. తాహాశీల్దారు అజ్మతుల్లాఖాన్ తమ కార్యాలయంలో, ఎస్ఐ గోపాల్ పోలీసు స్టేషన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవిన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మండుటెండలో రాజనేని మజ్జిగ చలివేంద్రం

విశాలాంధ్ర-చిల్లకూరు: జాతీయ రహదారిపై వరగలి అడ్డరోడ్డు సమీపంలో ,రాజనేని రామానా యుడు ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు రాజనేని శ్రీనివాసనాయుడు తమ స్వంత నిధులతో మండుటెండలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ మరియు చల్లని మినరల్ మంచినీటి చలి వేంద్రం తమ ప్రతినిధులు, సోదరులు సమక్షంలో ఎస్ఐ గోపాల్ చేతుల మీద ప్రారంభించారు. జడ్పీటీసీ మన్నెం శీనయ్య, యంపిటిసి యల్లసిరి జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

కులనిర్మూలన పోరాట సమితి అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-చిల్లకూరు: కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కావలి బాలయ్య ఆధ్వర్యం లో శుక్రవారం యేరూరు గ్రామంలో ప్రజలు, మహిళలు, కుల నిర్మూలన పోరాట సమితి సభ్యులు సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పండుగ వాతావరణం లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కానూరు గ్రామములో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పెళ్లకూరు : కానూరు లో వెలసియున్న అంబెద్కర్ విగ్రహం దగ్గర కానూరు అంబెద్కర్ యూత్ ఆధ్వర్యంలో 132 వ అంబెద్కర్ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం న కు అంబెద్కర్ ధర్మ పొరటసమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూపిలి. నాగరాజు భారత దేశ విముక్తి ప్రదాత, భారత దేశ ఆధునిక బుద్ధుడు, ప్రపంచ దేశాల విముక్తి తత్వవేత్త అని తెలియ చేసేరు. ప్రముఖ అంబేద్కరిస్ట్ వురిని. కృష్టయ్య మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కై మనందరం కలిసి ముందుకు వెళ్లాలని తెలియ చేసేరు. ఈ కార్యక్రమంలో సంక్రాంతి. వెంకటేశ్వర్లు, మరియు గ్రామస్తులు పాలుగున్నారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి

విశాలాంధ్ర - వెంకటగిరి : ప్రముఖ భారతీయ న్యాయవాది.ఆర్థిక శాస్త్రవేత్త. రాజకీయ నేతప్రముఖ సంఘసంస్కర్త.భారత రాజ్యాంగ శిల్పి స్వాతంత్ర్య భారతదేశ మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రివర్యులు... అంటగానితనం కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన దళిత జాతి ముద్దుబిడ్డ...ప్రపంచ మానవతా మూర్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 132వ జయంతి ని పురస్కరించుకొనివెంకటగిరి మున్సిపాలిటీ 25వ వార్డ్ కంపాలెంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మరియు వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి నక్కా భానుప్రియ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ నక్కా వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మరియు ప్రజలు పాల్గొన్నారు.